క్లుప్తంగా

సంక్షేమ పాలనను ఆదరిద్దాం



బాపురంలో ప్రచారం చేస్తున్న బుట్టా ప్రతుల్

నందవరం: పేదల సంక్షేమ ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు బుట్టా ప్రతుల్ విన్నవించారు. ఆదివారం మండలంలోని హెచ్.బాపురం గ్రామంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పేదలకు ఆశలకు అనుగుణంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేసిందని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ, పింఛన్ కానుక, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, విద్యాదీవెన తదితర పథకాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచారని వివరించారు. ప్రజా సేవకు కట్టుబడి పనిచేసిన జగనన్నను మరో మారు దీవించాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, నాయకులు విరుపాక్షిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిమ్మప్ప, దావీదు, రామకోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం



లింగాలపల్లెలో ప్రచారం చేస్తున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): సీఎం జగనన్నను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని మరోసారి ఆశీర్వదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రామ్మోహన్ రెడ్డి ప్రచారం సాగించారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని లింగాలపల్లె, సిద్దినగట్టు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, దేశాయ్ సమీర్‌కుమార్ రెడ్డితో కలిసి కరపత్రాలు పంచుతూ ఎంపీగా బీవై రామయ్య, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి గెలుపునకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని, పేదల పక్షాన నిలిచిన వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. నాయకులు శంకర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మి మాదిరెడ్డి, ప్రభాకర్, శివనాయుడు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



ఆలూరు మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రం నుంచి వస్తున్న విద్యార్థులు

ఆలూరు రూరల్/గోనెగండ్ల/మద్దికెర: మోడల్ స్కూళ్లలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. స్థానిక మోడల్ స్కూల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. 400 మంది విద్యార్థులకు గాను 375 మంది పరీక్షకు హాజరయ్యారు. 25 మంది గైర్హాజరైనట్లు పరీక్ష చీఫ్ రాఘవ రావు వెల్లడించారు. విద్యార్థులకు తాగునీరు ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపు అందుబాటులో ఉంచారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

- గోనెగండ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షాహీనా పర్వీన్ మాట్లాడుతూ.. స్థానిక పాఠశాలలో అందుబాటులో ఉన్న 80 సీట్లకు 412 మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం ప్రవేశ పరీక్షకు 395 మంది హాజరైనట్లు చెప్పారు. 17 మంది గైర్హాజరయ్యారని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని చెప్పారు.
- మద్దికెర ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సవిత మాట్లాడుతూ.. తమ పాఠశాలలో ప్రవేశాల కోసం 117 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 86 మంది హాజరయ్యారని, 31 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాన్ని ఎంఈఓ రంగస్వామి తనిఖీ చేశారు.

వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతాం

వెల్దుర్తి(కృష్ణగిరి): తాము వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని, పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సేవలో ముందుంటామని వెల్దుర్తి 12వ వార్డు మెంబర్ బెస్త శంకర్, తెలుగు శేఖర్ స్పష్టం చేశారు. వీరికి శనివారం టీడీపీ నాయకులు కండువాలు కప్పి తమ పార్టీలో చేరినట్లు ప్రకటించుకోగా.. విషయం తెలుసుకున్న వార్డు మెంబర్ తదితరులు ఆదివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయం చేరుకుని బొమ్మన రవిరెడ్డి చేతుల మీదుగా తిరిగి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. తమ పార్టీలోకి చేరినట్లు టీడీపీ నేతలు ప్రకటించిన 24 గంటల్లోపే కార్యకర్తలు తిరిగి వైఎస్సార్‌సీపీ గూటికి చేరుకోవడంతో టీడీపీ నాయకుల డ్రామాలపై ప్రజలు నవ్వుకుంటున్నారు.

ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలు వింటూ



ఎమ్మిగనూరు 14వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక



రోడ్ షోలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

ఎమ్మిగనూరుటౌన్: సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ప్రజలను విన్నవించారు. ఆమె ఆదివారం 14వ వార్డులో కౌన్సిలర్ ఖాశింబేగ్, రాష్ట్ర కుర్ణికరికాల చైర్మన్ బుట్టా శారదమ్మతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజాసేవ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పరిశ్రమలు ఏర్పాటు చేయించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కుట్రలు పన్నుతూ అలవిగాని హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు చూస్తున్నారన్నారు. మరోసారి జగనన్నను సీఎంగా గెలిపించుకుంటే రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల కష్టాలు తీరతాయన్నారు. టీడీపీకి అధికారం ఇస్తే రాష్ట్ర బడ్జెట్ ఆ పార్టీ నాయకుల జేబుల్లోకి వెళుతుందని, సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేర్చిన జగనన్నకు అండగా నిలవాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు బుట్టా శివనీలకంఠ, రియాజ్‌అహమ్మద్, బీఎన్ నాగరాజు, మాధవస్వామి, మహబూబ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మిగనూరుటౌన్: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. స్థానిక తేరుబజార్‌లోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో స్ఫూర్తి వికలాంగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని దివ్యాంగుల ఆత్మీయ సమావేశం జరిగింది. బుట్టా రేణుక మాట్లాడుతూ.. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. సంక్షేమ పాలన సాగించిన సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. స్ఫూర్తి దివ్యాంగుల అసోసియేషన్ అధ్యక్షుడు ఇర్షాద్ అహమ్మద్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తెలిసిన నేత జగనన్న

గోనెగండ్ల: ప్రజల కష్టాలు తెలుసుకుని పరిష్కరించిన మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక అన్నారు. ఆమె ఆదివారం పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డితో కలిసి మండలంలోని అలువాల, కులుమాల గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంటే టీడీపీ అధినేత చంద్రబాబు ఎల్లో మీడియా ద్వారా నిత్యం బురద చల్లె ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఐదేళ్లగా వలంటీర్ వ్యవస్థపై విషం కక్కిన చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి వస్తే వారికి రూ.పది వేలు వేతనం ఇస్తామని మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగనన్నకే పట్టం కట్టాలని, మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బీవై రామయ్యను ఎంపీగా గెలిపించాలని విన్నవించారు.

చంద్రబాబువి మోసపూరిత హామీలు

హామీలిచ్చి అధికారం చేపట్టాక మోసగించడం చంద్రబాబుకు అలవాటే అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను గమనించి ప్రజలు ఓటు వేయాలని విన్నవించారు. రాష్ట్రం అభివృద్ధి వైపు నడవాలంటే మళ్లీ సీఎంగా జగనన్న కొనసాగాలన్నారు. వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు శివనీలకంఠ, బందెనవాజ్, మహేశ్వర రెడ్డి, కాశీరెడ్డి, రాముడు, మన్సూర్, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, రత్నం, సుధాకర్, గిరి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని నిలబెట్టుకుందాం



వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

కృష్ణగిరి: సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరో మారు ఎన్నుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పిలుపునిచ్చారు. ఆమె ఆదివారం కృష్ణగిరి, తొగర్చేడులో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి, వైస్ ఎంపీపీ బోయ సుశీల, పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ, మహిళలతో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత చంద్రబాబు అవకాశవాద రాజకీయాలు ఇక చెల్లవని తేల్చిచెప్పారు. టీడీపీ పాలనలో సంక్షేమం ఊసే లేదని, అభివృద్ధి అటకెక్కిందని ఆరోపించారు. జగనన్న ఐదేళ్ల పాలనలోనే అద్భుతాలు చేశారని చెప్పారు. ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా మరోసారి జగనన్నకు సీఎంగా అవకాశం ఇవ్వాలని విన్నవించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బీవై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అంకాల మహాలక్ష్మి, షాలుమియ్య, జయరామిరెడ్డి, పోతురెడ్డి, రంగనాయకులు, హుసేన్‌సాహెబ్, దస్తగిరి, రామచంద్రుడు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు చుంచు ఎర్రగుడిలో..:

ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సోమవారం ఉదయం చుంచు ఎర్రగుడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ, మండల అధ్యక్షుడు తెలిపారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

అప్పుడెందుకు చేయలేదు బాబూ?



హొళగుందలో మాట్లాడుతున్న బుసినె శ్రీరాములు

హొళగుంద: ఐదేళ్ల జగనన్న పాలనలో ప్రజలకు చేసిన మేలు, అభివృద్ధి కార్యక్రమాలను 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎందుకు చేయలేకపోయారో చెప్పాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు బుసినె శ్రీరాములు ప్రశ్నించారు. ఈ నెల 23న వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరుపాక్షి నామినేషన్ వేయనున్న సందర్భంగా ఆయన ఆదివారం హొళగుంద పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జగనన్న ఐదేళ్ల పాలనలో దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించారని, హొళగుందలోనే నాలుగు సచివాలయాలు, నాలుగు ఆర్బీకేలు, ప్రభుత్వ పాఠశాలలకు కొత్త భవనాలు, సీసీ రోడ్లు, కొత్త రూపు తెచ్చుకున్న ఆస్పత్రులు, 108, 104 అంబులెన్స్‌లు, వలంటీర్ల ఇంటి వద్దకే పింఛన్ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని టీడీపీ హయాంలో ఇవన్నీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. టీడీపీ పాలనలో ఆ పార్టీ నాయకులు దోచుకునేందుకే బడ్జెట్ అంతా సరిపోయిందని ఎద్దేవా చేశారు. జగనన్న పాలనలో జరిగిన మార్పు, చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. మంగళవారం ఆలూరులో జరిగే నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. నాయకులు ఈశా, శేషప్ప, ఎస్కే గిరి, మల్లికార్జున, రవి, హనుమప్ప, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని ఎస్ పేరేముల గ్రామంలో లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం సందర్భంగా నిర్వహించిన న్యూ కేటగిరీ వృషభాల రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి ప్రారంభించిన పోటీలలో విజేతలుగా తెలంగాణ రాష్ట్రం గొర్లఖాన్‌దొడ్డి గ్రామానికి చెందిన కురువ కర్రెప్ప వృషభాలు నిలిచి రూ.40 వేల నగదు బహుమతి గెలుచుకున్నాయి. తర్వాతి నాలుగు స్థానాలలో వరుసగా పగిడ్యాల కోవెల గిరిజ వృషభాలు, వరదాయపల్లె బెస్త శ్రీరాములు వృషభాలు, బుక్కాపురం రమేశ్, మసామసీదు రమేశ్‌నాయుడు సంయుక్త వృషభాలు, పెండేకల్ నాగభూషణ వృషభాలు నిలిచి రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు గెలుచుకున్నాయి. మరో మూడు జతల వృషభ యజమానులకు నిర్వాహకులు కన్సోలేషన్ బహుమతులందించారు.

24న బండలాగుడు పోటీలు

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో అవధూత పక్కీరప్ప స్వామి రథోత్సవం సందర్భంగా 24వ తేదీ ఉదయం 8 గంటలకు రాష్ట్రస్థాయి దేశం, కిలారి ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ విజయుడు, గ్రామస్తులు ఆదివారం తెలిపారు. పోటీలలో విజేతలకు వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల వృషభాల యజమానులు 97010 90928, 90520 32913 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, బాలనాగిరెడ్డి

దేవనకొండ: రాష్ట్ర అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఆదోని, మంత్రాలయం ఎమ్మెల్యేలు సాయిప్రసాద్ రెడ్డి, బాలనాగి రెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించాలని కోరుకుంటూ వారు ఆదివారం మండలంలోని కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో వెలిసిన కొలుట్ల చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. 2019లో టీడీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడి రామరాజ్య పాలన తెచ్చుకున్నామన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించి రామరాజ్య పాలన కొనసాగించాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసగించేందుకు చూస్తున్నారని, ఆయన మాటలను నమ్మే పరిస్థితుల్లో జనాలు లేరని చెప్పారు. పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రజల మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉందని, మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పండితులు చల్లా బంగారయ్య, చల్లా మురళి, విద్యాధర్‌స్వామి, వెంకటేశ్వర్లు, కొలుట్ల, లక్ష్మన్నస్వామి తదితరులు ఉన్నారు.

విజయవంతం చేయండి

గోనెగండ్ల: మండల కేంద్రంలోని బాషా ఫంక్షన్ హాలులో సోమవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు బందెనవాజ్ పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం గోనెగండ్లలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక హాజరవుతున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మబువలి, చికెన్ రాజా, కోశీంవలి, బందెనవాజ్, ఉస్మాన్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలుద్దాం



వైఎస్సార్‌సీపీలో చేరిన మనేకుర్తి, అంగస్కల్ గ్రామాల కురువలతో ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి

దేవనకొండ: సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికీ మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి అందరూ దీవించి అఖండ విజయం అందించాలని, వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం దేవనకొండలో పార్టీ కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల్లో గెలుపునకు అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. రాష్ట్రంలో పేద ప్రజలు, పెత్తందార్ల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో పెత్తందార్ల చేతుల్లోకి అధికారం పోనివ్వరాదన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా శ్రమించి ఆలూరులో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- రోజురోజుకు ఖాళీ అవుతున్న టీడీపీ దయనీయ స్థితికి చేరుకుందని ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు. మండలంలోని చెల్లిచెలిమల గ్రామానికి చెందిన టీడీపీ శ్రేణులు దాదాపు 10 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు.

చిప్పగిరి: హాలహర్వి టీడీపీ, జనసేన పార్టీలకు సంబంధించిన 53 కుటుంబాల వారు ఆ పార్టీలకు బైబై చెప్పి ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. చిప్పగిరిలోని ఆయన స్వగృహంలో పార్టీలో చేరిన నాయకులకు విరూపాక్షి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మారుతి, మరలింగ, శేఖర్, కృష్ణ, ఉపేంద్ర, లింగప్ప, గాదిలింగ, తదితరులు ఉన్నారు.

ఆలూరు రూరల్: ఆలూరులో మండలం మనేకుర్తి, అంగస్కల్ గ్రామాల్లో టీడీపీ, కురువ సామాజికవర్గానికి చెందిన బాదిలి లింగన్న, దేవి రెడ్డి, బీరప్ప, ఎర్రగుడి దేవన్న, కల్లుబావి కాంత, గురురాజులతో పాటు 50 కుటుంబాలు ఆ గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి, నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, శశికళ, మసాల పద్మజ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలన మరో ఐదేళ్లు కొనసాగించేందుకు తామంతా సిద్ధమంటూ పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు ఏరూరు శేఖర్, మండల కన్వీనర్ ఈరన్న, కో-కన్వీనర్ వీరేష్, కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.



ప్రచారంలో భాగంగా మిషన్ కుడుతున్న విరూపాక్షి

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ఆలూరు: సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, నాయకులు మసాల పద్మజ, వైకుంఠం మల్లికార్జునచౌదరి, శశికళ, కృష్ణమోహన్ ఓటర్లను అభ్యర్థించారు. వారు ఆదివారం ఆలూరులో ఎస్సీ కాలనీ, మెయిన్ బజార్, ముస్లిం కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో సీఎం జగనన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలే తనను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని విరూపాక్షి హామీ ఇచ్చారు. నాయకులు ఏరూరు శేఖర్, రంగమ్మ, హనుమంతమ్మ, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

హాలహర్వి: మండలంలోని క్షేత్రగుడి-కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టులో హాలహర్వి పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎస్ఐ నరేంద్ర, పోలీసు సిబ్బందితో కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రూ.50 వేలు పైగా డబ్బులు తీసుకెళ్లే వారు అందుకు సంబంధించిన రశీదులు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.

భక్తి మార్గంలో నడవాలి

హొళగుంద: ప్రతి ఒకరు భక్తి మార్గంలో నడుచుకుంటే మంచి జరుగుతుందని జంగమర హొసళ్లికి చెందిన అజాత శంభులింగ శివాచార్య స్వామి సూచించారు.శనివారం రాత్రి స్థానిక సిద్దేశ్వరస్వామి ఆలయంలో ధర్మకర్త రాజ పంపన్నగౌడ్, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకల్బుర్గి శరణ బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. నిత్య పురాణ ప్రవచన పండితుడు సిద్ధ రామయ్యశాస్త్రి పురాణాన్ని చదివి వినిపించారు.

చేనేతపురి..చైతన్య దీప్తి

తుంగభద్రనది పరవళ్లు.. ప్రాజెక్టుల జలకళలు.. రాఘవేంద్రుల ఆధ్యాత్మిక పరిమళాలు.. చేనేతల కళా నైపుణ్యం వెరసి రాజకీయ చైతన్యానికి వేదికగా మారింది ఎమ్మిగనూరు నియోజకవర్గం. మండలాల పునర్విభజనలో గురుస్థానమైన మంత్రాలయాన్ని కోల్పోయినా.. లెక్క తప్పకూడదని పత్తికొండ నియోజకవర్గంలోని గోనెగండ్లను 2009లో తనలో చేర్చుకుంది. ప్రస్తుతం ఎమ్మిగనూరు పురపాలక సంఘంతో పాటు గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం మండలాలతో నియోజకవర్గంగా రూపాంతరం చెందింది. ఈ ఐదేళ్లలో వంద శాతం అభివృద్ధి చెంది చేనేతపురిగా ఖ్యాతి గాంచింది.

ఇది విలక్షణమైన నియోజకవర్గం

- ఇక్కడి నుంచే గెలిచి సీఎం పీఠం అధిష్టించిన నాయకులు
- ప్రస్తుతం బుట్టా రేణుక మొదటి మహిళా అభ్యర్థిగా బరిలో..





ఎమ్మిగనూరు: సార్వత్రిక ఎన్నికలకు అంతా రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలకు, 25 లోక్‌సభ స్థానాలకు మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల నోటిఫికేషన్ వెలువడటంతో నామినేషన్ల పర్వం కూడా ప్రారంభమైంది. అయితే ఎమ్మిగనూరుకు విలక్షణమైన నియోజకవర్గంగా పేరుంది. ఇక్కడి నుంచి గెలిచిన వారు మంత్రులే కాదు ముఖ్యమంత్రులుగా పదవులు నిర్వహించారు. ప్రస్తుతం మహిళా అభ్యర్థిగా బుట్టా రేణుక బరిలో ఉన్నారు.

రాజకీయ అనుబంధం

ఎమ్మిగనూరు నియోజకవర్గం 1955లో ఏర్పడింది. మొదట ద్విసభ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన దామోదరం సంజీవయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిలు(1955లో) ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 14 పర్యాయాలు సాధారణ ఎన్నికలు, రెండు పర్యాయాలు ఉప ఎన్నికలు జరిగాయి. 9 సార్లు కాంగ్రెస్, 6 సార్లు టీడీపీ, 2 పర్యాయాలు వైఎస్సార్‌సీపీ, ఒక్క సారి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. మే 23న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మొదటి సారిగా మహిళా అభ్యర్థిగా బుట్టా రేణుక వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

ఎమ్మిగనూరు ప్రత్యేకతలు

- ఏటా మాఘమాసంలో నీలకంఠేశ్వరస్వామి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. నెలరోజులపాటు ఎమ్మిగనూరు జాతర జరగటం విశేషం.
- శ్రీరాముడు ప్రతిష్టించిన సైకతలింగం నందవరం మండలం గురుజాల గ్రామంలో శ్రీరామలింగేశ్వర ఆలయంలో ఉంది. ప్రతి శివరాత్రికి ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయి.
- చేనేతల నైపుణ్యానికి ఎమ్మిగనూరు పెట్టింది పేరు. చేనేతల కోసం వీవర్స్ సొసైటీ, కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంక్, కో-ఆపరేటివ్ స్టోర్స్‌లతో పాటు చేనేతల కోసం వీవర్స్ కాలనీ, సోమప్ప నగర్, శివన్న నగర్‌లు వెలిశాయి.
- రైతన్నలకు సాగునీరందించే తుంగభద్ర దిగువ కాలువ, గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాలు, జిల్లాలో ఏకైక వర్షాధారమైన గాజులదిన్నె ప్రాజెక్టు ఇక్కడ ఉన్నాయి.
- తెలంగాణ-రాయలసీమ జిల్లాలను అనుసంధానం చేసే నాగలదిన్నె బ్రిడ్జిని తుంగభద్ర నదిపై నిర్మించారు.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న ఏకైక జవహర్ నవోదయ విద్యాలయం ఎమ్మిగనూరులో ఉంది. 2 వేల ఎకరాల్లో బనవాసి అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. పశువీర్యోత్పత్తి కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం, వెటర్నరీ, అగ్రికల్చర్ డిప్లొమో కళాశాలలు, బనవాసి గురుకుల పాఠశాలతో ఎడ్యుకేషన్ హబ్‌గా బాసిల్లుతోంది.

ఎమ్మిగనూరు నియోజకవర్గం

ఎమ్మిగనూరు గ్రేడ్ 1 మున్సిపాలిటీ, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాలు

సరిహద్దులు:
- తూర్పున: కోడుమూరు నియోజకవర్గం
- పడమర: మంత్రాలయం, ఆదోని నియోజకవర్గాలు
- ఉత్తరం: తుంగభద్రానది
- దక్షిణం: ఆలూరు నియోజకవర్గం

మొత్తం జనాభా:	3,78,182
ప్రభుత్వ ఉద్యోగులు:	3,152
రిటైర్డు ఉద్యోగులు:	1,020
మొత్తం ఓటర్లు:	2,43,067
పురుషులు:	1,19,769
స్త్రీలు:	1,23,253
ఇతరులు:	45
మొత్తం పోలింగ్ కేంద్రాలు:	271

ఎమ్మిగనూరు నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు

సంవత్సరం	విజేత
1955 (ద్విసభ)	కోట్ల విజయభాస్కర్‌రెడ్డి (జనరల్) దామోదరం సంజీవయ్య (ఎస్సీ రిజర్వ్‌డ్)
1962	వై.సి. వీరభద్రగౌడ్
1967	పి.ఓ సత్యనారాయణరాజు
1972	పి.ఒ. సత్యనారాయణరాజు
1978	కేఆర్ హనుమంతరెడ్డి
1983	కోట్ల విజయభాస్కర్‌రెడ్డి
1983 (ఉప ఎన్నిక)	బీవి మోహన్‌రెడ్డి
1985	బీవీమోహన్‌రెడ్డి
1989	బీవీమోహన్‌రెడ్డి
1994	బీవీమోహన్‌రెడ్డి
1999	బీవీమోహన్‌రెడ్డి
2004	కే.చెన్నకేశవరెడ్డి
2009	కే.చెన్నకేశవరెడ్డి
2012 (ఉప ఎన్నిక)	కే.చెన్నకేశవరెడ్డి
2014	బి.జయనాగేశ్వరరెడ్డి
2019	కే.చెన్నకేశవరెడ్డి